షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 26 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

1st Year Happy Work Anniversary

Good for Health
Best for Readers

# ప్రపంచంలోనే తెలంగాణ నంబర్ వన్

- తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం
- హెల్త్ కేర్ రంగం భవిష్యత్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని
- ”రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం
- అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది.



హైదరాబాద్

ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా–2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ”రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను - మిగతా3లో



## గత ఆరేళ్ల బీజేపీ పాలనలో అసోం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి రెట్టింపు అయింది

- తూర్పు, ఈశాన్య ప్రాంతాలు దేశం భవిష్యతులో కొత్త ప్రయాణానికి శ్రీకారం
- ఇక 2018లో అడ్వాంటేజ్ అసోం సదస్సు నిర్వహించారు
- దేశ పురోగతికి అసోం రాష్ట్ర సహకారం క్రమక్రమంగా పెరుగుతోంది
- అసోం బిజినెస్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



# ఆ విషయం నిరూపించాలి..

- రేవంత్‌కు కిషన్‌రెడ్డి మాస్ సవాల్
- అప్పుడు సీబీఐ దర్యాప్తు అంటూ హోరెత్తించారు..
- ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అవగాహన లేకుండా మాట్లాడి ప్రతిష్ట దెబ్బతీస్తున్నారు.
- అధికారంలోకి రాకముందు చాలా అంశాలపై సీబీఐ దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేసిన రేవంత్..
- అధికారంలోకి వచ్చాక సీబీఐ డిమాండ్ అనే మాటే ఎత్తడం లేదు

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అవగాహన లేకుండా మాట్లాడి ప్రతిష్ట దెబ్బతీస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి రాకముందు చాలా అంశాలపై సీబీఐ దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేసిన రేవంత్.. అధికారంలోకి వచ్చాక సీబీఐ డిమాండ్ అనే మాటే ఎత్తడం లేదన్నారు. అధికారంలోకి రాగానే ఆయన వైఖరి మారిందన్నారు కిషన్ రెడ్డి. అప్పుడు సీబీఐ దర్యాప్తు అంటూ హోరెత్తించారు.. ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. 'బీజేపీ నేతలు, బీజేపీ రాష్ట్ర - మిగతా3లో

## ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంపై జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో వరుసగా ప్రమాదాలు
- తాజా ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం వల్ల ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆర్థిక నష్టం
- ఇంతకు ముందు సుంకిశాల, పెద్దవాగు ప్రమాదాలు జరిగినప్పుడు కూడా ప్రభుత్వం ఎలాంటి దర్యాప్తు చేయలేదు,
- తాజా ప్రమాదాలపై న్యాయ కమీషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని మేము మా పార్టీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

హైదరాబాద్

ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంపై జ్యుడిషీయల్ కమిషన్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఒకవైపు సహాయక చర్యలను మరింత వేగవంతంగా కొనసాగిస్తూనే జరిగిన ప్రమాదంపైన అందుకు బాధ్యులైన వారిపైన విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో వరుసగా - మిగతా3లో



## ఇంటర్నెట్ షట్‌డౌన్‌లో ఇండియా ఫస్ట్!

యాక్సెస్ నౌ నివేదికలో వెల్లడి

సైనిక దేశాల్లో మయన్మార్ టాప్



## 2 రోజుల్లోనే రూ. 30 కోట్ల పెట్టుబడులు

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు
- ఒకప్పుడు మధ్యప్రదేశ్‌ను అనారోగ్య రాష్ట్రాలలో ఒకటిగా లెక్కించారు.
- ఇప్పుడు విద్యుత్, రోడ్లు, నీటి పరంగా ఎంపీ ఎంతో అభివృద్ధి చెందింది
- గత 20 ఏళ్లలో 5 లక్షల కిలోమీటర్ల రోడ్లు నిర్మించబడ్డాయి
- రాష్ట్రం 25 శాతం పత్తిని కూడా ఉత్పత్తి చేస్తుంది



## అరగంటలో 350 కిలోమీటర్ల జర్నీ!

- హైపర్‌లూప్ అనేది అత్యంత అధునాతనమైన రవాణా వ్యవస్థ
- గంటకు వెయ్యి కిలోమీటర్ల ప్రయాణం ఈ రవాణా వ్యవస్థ లక్ష్యం
- సుదుర గమ్యాలను నిమిషాల వ్యవధిలో చేరుకునేలా చేయడమే దీని ఉద్దేశం.
- ఐఐటీ మద్రాస్ ఆలోచనతో భారత తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ సిద్ధమైంది.



## నయవంచన ఎక్కువ కాలం సాగదు

- పళనిస్వామిపై పన్నీర్ సెల్వం ఫైర్
- రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ జయ పాలన రావాలని కోరుకుంటున్నారు
- ఆమె బ్రతికున్నంతకాలం పార్టీని ఉన్నతస్థితికి చేర్చారు
- ఆ తర్వాత పార్టీలో ద్వంద్వ నాయకత్వం ఉన్నప్పుడు బలం బాగా పుంజుకుంది

# మార్చి ఒకటి నుంచే రేషన్ కార్డులు జారీ



గుడ్ న్యూస్ చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్..

ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం

హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు.

# పాక్ గెలవాలంటే కాంగ్రెస్‌కు ఓటేయ్యండి

- 'ఇండియా గెలవాలంటే బీజేపీకి ఓటు వేయండి..
- పాకిస్తాన్ గెలవాలంటే కాంగ్రెస్‌కు ఓటేయ్యండి'
- "బీఆర్ఎస్ కులగణనకు అనుకూలం
- బీఆర్ఎస్ 51 శాతం బీసీ జనాభా, కాంగ్రెస్ చేస్తే 46 శాతం లెక్క..
- ఎవరిది తప్పు.. ఎవరిది ఒప్పు..?.



కరీంనగర్

'ఇండియా గెలవాలంటే బీజేపీకి ఓటు వేయండి.. పాకిస్తాన్ గెలవాలంటే కాంగ్రెస్‌కు ఓటేయ్యండి' అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ గెలిచి నిరుద్యోగ, ఉద్యోగ సమస్యలు తీర్చుతున్నాం. అల్ఫోర్స్ వార్షికోత్సవ సభలాగా నిన్నటి సీఎం రేవంత్ రెడ్డి మీటింగ్ ఉంది" అంటూ ఎద్దేవా చేశారు. "బీఆర్ఎస్ కులగణనకు అనుకూలం. బీఆర్ఎస్ 51 శాతం బీసీ జనాభా, కాంగ్రెస్ చేస్తే 46 శాతం లెక్క.. ఎవరిది తప్పు.. ఎవరిది ఒప్పు..?. 12 శాతం ముస్లిం జనాభాకు, 10 శాతం రిజర్వేషన్ ఇస్తే.. 80 శాతం లాభం వారికే జరుగుతుంది. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్, కారు రేస్ కేసుల్లో సీబీఐ విచారణ ఎందుకు కోరట్లేదు. సీబీఐ విచారణ కోరండి, మేము అరెస్టు చేస్తాం. ప్రభాకర్ రావు పారిపోయేందుకు సహకరించింది - మిగతా3లో

## కాంగ్రెస్ అభ్యర్థిగా
# ఆలోఫ్ఫర్స్ నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించాలి

**– టి పిసిసి డెలిగేట్ సుజిత్ రావు**

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 25 :**మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టి పిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేంద్ర రెడ్డి కి మొదటి ప్రాధాన్యతా ఓటు తో గెలిపించాలని అన్నారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ఈయన పట్టుదలతో కృషి చేస్తారని వారికి పట్టభద్రుల సమస్యలపై అవగాహన కల్పించారు. యువత మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రుల కోసం ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు .పట్టభద్రులు కు అండగా ఉంటామని అన్ని విధాల సమస్యలకు ముందుండి పరిష్కరిస్తామని కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ గా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టీ పీసీసీ ఫిషర్ మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,మల్లాపూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ, దామెర రాజశేఖర్ రెడ్డి, అశోక్, జిల్లా యూత్ మీడియా కో-ఆర్డినేటర్ కూన రాకేశ్, యూత్ నియోజకవర్గ సెక్రటరీ అమ్ముల పవన్, నల్లూరి సాగర్,మాజీ ఎంపీటీసీ సుదర్శన్,యండి జాఫర్, మామిడి రాజశేఖర్ రెడ్డి ,ఇప్పపల్లి గణేష్ గోపిడి, నరేశ్,బైండ్ల శ్రీకాంత్,కొంపెల్లి రాజయ్య, దుంగేరి నరేశ్, రెబ్బాస్ మల్లేశ్, ఎట్టెం మల్లేశ్, ముద్దం ప్రశాంత్, కూన సాయి తేజ,ప్రణయ్, వినీత్, సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు



## రాచర్ల జూనియర్
# కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు







**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి. ఫిబ్రవరి 25:** ఎల్లారెడ్డి పేట మండలంలోని రాచర్ల గొల్లపల్లిలోని రాచర్ల జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జరిగిన వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. శ్రీనివాస్ హాజరై విద్యార్థులు పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి, మంచి ఫలితాలు ఎలా సాధించాలి అన్న అంశం పై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యాసంవత్సరం లో స్టేట్ ర్యాంక్స్, డిస్టిక్ ర్యాంక్స్ సాధించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. శైలజా చైర్మన్ అయిత వెంకటేశ్వర్లు, కళాశాల డైరెక్టర్స్ ఏలూరి రాజయ్య , జయశ్రీ మార్కెటింగ్ హెడ్ టి.శ్యాంసుందర్ రావు అధ్యాపక,అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి ఉత్సవాలకు
# ముస్తాబైన శ్రీ బోలె నాథ్ కర్బల దేవస్థానం







**మూడు రోజుల పాటు ఉత్సవాలు**
**దీపాల కాంతులు, ప్రత్యేక పూల అలంకరణలో ఆలయం**
**రాత్రిపూట జాగరణ భజన సంకీర్తనలు**
**భారీ శివలింగానికి పంచామృత అభిషేకాలు**

**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం మండల ప్రతినిధి ఫిబ్రవరి 25 :**హిందువులు ఆరాధ్యంగా పూజించే పరమశివునికి ఉపవాసాలు జాగరణ లతో భజన సంకీర్తనలు చేస్తూ అతి ప్రధానమైన పూజ మహా శివరాత్రి పర్వదినం ఉత్సవాలకు అన్ని శివాలయాలు ముస్తాబు అవుతున్నాయి. ఆలయ కమిటీలు గత రెండు రోజులుగా ప్రత్యేక దీపాలంకరణ పచ్చని చలవ పందిళ్ళు పూల అలంకరణలో అన్ని ఏర్పాట్లు చేశారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో శ్రీ బోలేనాథ్ ఆలయం లో అతి పెద్ద శివలింగం శివపార్వతుల తో కూడిన పెద్ద పెద్ద ప్రతిమలకు అలంకరణ చేసి మహాశివరాత్రి ఏర్పాట్లలో భాగంగా ఆలయంలో చక్కటి పూల అలంకరణ చలువ పందిళ్ళు విద్యుత్ కాంతుల ఏర్పాటు చేసి మూడు రోజులపాటు ఉత్సవాలను జరిపేందుకు అన్ని సిద్ధం చేసి ఉంచారు. ఈ ఆలయానికి ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ ,కరీంనగర్ జిల్లాల నుండి భారీగా భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నట్లు ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా సోంతి మెహన్ యోగి ఫౌండేషన్ నూతన ప్రారంభోత్సవం చేయనున్న సొంతి మోహన్ యోగీ ఫౌండేషన్ ముఖ్య సిద్ధాంతాలు వ్యక్తం చేస్తు అనాధ పిల్లలకు విద్య వైద్యం భోజనంతో పాటు యోగ శిక్షణతో పిల్లలకు మెరుగు అయిన భవిష్యత్తును ఇవ్వడమే మా ముఖ్య సిద్ధాంతమన్నారు. అలాగే గత కొన్ని రోజుల నుండి ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బోలె నాథ్ కర్బల వ్యవస్థాపాకులు పేర్కొన్నారు.

## నయవంచన
## ఎక్కువ కాలం సాగదు..

మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణం తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా అన్నాడీఎంకే వరుస ఓటములు చవిచూడటానికి ఆ పార్టీలో కొనసాగుతున్న ఏక నాయకత్వమే కారణమని తమిళనాడు మరో మాజీ సీఎం ఓ పన్నీర్‌సెల్వం అన్నారు. జయ లలిత జయంతి సందర్భంగా మెరీనాబీచ్ కామరాజర్ రోడ్డులో ఉన్న ఆమె విగ్రహానికి పన్నీర్ సెల్వం నివాళులు అర్పించారు. తన అనుచరులతో కలిసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పన్నీర్ సెల్వం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ జయ పాలన రావాలని కోరుకుంటున్నారని, ఆమె బ్రతికున్నంతకాలం పార్టీని ఉన్నతస్థితికి చేర్చారని అన్నారు. ఆ తర్వాత పార్టీలో ద్వంద్వ నాయకత్వం ఉన్నప్పుడు బలం బాగా పుంజుకుందని చెప్పారు. ఇప్పుడు ఏక నాయకత్వం వచ్చినప్పటి నుంచి పార్టీ ప్రతిష్ట క్రమంగా తగ్గుతూ వస్తోందని అన్నారు. అన్నాడీఎంకే పార్టీలోని సీనియర్ నేతలంతా పార్టీ నాశనమైనా పరవాలేదుగానీ ఏక నాయకత్వమే కావాలని కోరుకుంటున్నారని, ఇది మంచిది కాదని పన్నీర్ సెల్వం చెప్పారు. పార్టీలో నిరంకుశధోరణి పెరుగుతోందని ఆరోపించారు. పార్టీ నుంచి విడిపోయినవారిందరినీ కలుపుకుని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తే అన్నాడీఎంకే గెలిచి అధికారంలోకి వస్తుందని అన్నారు. అయితే ఆ దిశగా పార్టీ నాయకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గర్హనీయమని ఓపీఎస్ వ్యాఖ్యానించారు. ఓపీఎస్ వ్యాఖ్యలను పళనిస్వామి తిప్పికొట్టారు. 'తోడేలు, గొర్రె పిల్ల కలిసి సాగుచేస్తే మంచి పంట దిగుబడి వస్తుందా..? నమ్మకస్తుడు, రాజద్రోహి ఒకేచోట ఉండగలరా..? మీరు చెప్పింది జరగడం అసాధ్యం' అని పన్నీర్ సెల్వం పేరును ప్రస్తావించకుండా పళని స్వామి వ్యాఖ్యానించారు. అందుకు పన్నీర్ సెల్వం కూడా పళనిస్వామి పేరును ప్రస్తావించకుండానే.. జయలలితకు అత్యంత నమ్మకస్తుడిని తానేనని, అసలు అన్నాడీఎంకే తనదే అవుతుందని, నీ నయవంచన ఎక్కువకాలం సాగదని కౌంటర్ ఇచ్చారు.

## 2 రోజుల్లోనే రూ. 30,77,000 కోట్ల పెట్టుబడులు

భారతదేశాన్ని తయారీ కేంద్రంగా మారుస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో 2 రోజుల పాటు జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ చివరి రోజైన నేడు అమిత్ షా హాజరైన క్రమంలో పేర్కొన్నారు. ఒకప్పుడు మధ్యప్రదేశ్‌ను అనారోగ్య రాష్ట్రాలలో ఒకటిగా లెక్కించారన్న ఆయన, ఇప్పుడు విద్యుత్, రోడ్లు, నీటి పరంగా ఎంపీ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. దీంతోపాటు రాష్ట్రంలో గనులు, ఖనిజాలు కూడా సమృద్ధిగా ఉన్నాయన్నారు. గత 20 ఏళ్లలో 5 లక్షల కిలోమీటర్ల రోడ్లు నిర్మించబడ్డాయని, రాష్ట్రం 25 శాతం పత్తిని కూడా ఉత్పత్తి చేస్తుందన్నారు. దీంతో మధ్యప్రదేశ్ దేశానికి పత్తి రాజధానిగా మారిందన్నారు. ఈ క్రమంలో మధ్యప్రదేశ్‌తో రూ. 30,77,000 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలపై సంతకాలు జరిగాయని అమిత్ షా ప్రస్తావించారు. రెండు రోజుల్లో రెండు వందలకు పైగా భారతీయ కంపెనీలు, రెండు వందలకు పైగా గ్లోబల్ కంపెనీల %జజుూ%లు, ఇరవైకి పైగా యూనికార్న్ వ్యవస్థాపకులు, యాభైకి పైగా దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చారని గుర్తు చేశారు. మధ్యప్రదేశ్ ఆహార ప్రాసెసింగ్‌కు కూడా ఒక ముఖ్యమైన రాష్ట్రంగా పరిగణించబడుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన వారికి మంచి వాతావరణం లభిస్తుందని తాను హామీ ఇస్తున్నట్లు చెప్పారు అమిత్ షా. అంతేకాదు ఎంపీ మన దేశ గొప్ప వారసత్వాన్ని కూడా గుర్తు చేస్తుందని అమిత్ షా పేర్కొన్నారు. దీంతోపాటు 2047 నాటికి మన దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇందులో మధ్యప్రదేశ్ ముఖ్యమైన సహకారాన్ని కలిగి ఉంటుందన్నారు. ఈ క్రమంలో భారతదేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని, వివిధ రంగాలలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన విధానాలు భారతదేశాన్ని తయారీ కేంద్రంగా మార్చడంలో సహాయపడతాయన్నారు. ఇక్కడ అభయారణ్యం, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి కూడా ఉందన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సును ఫిబ్రవరి 24న ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇది ఫిబ్రవరి 25న ముగిసింది. దేశంలోని అనేక మంది కీలక పారిశ్రామికవేత్తలు ఈ శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టనున్నట్లు

## బిల్డింగ్ వర్కర్స్
## యూనియన్ నూతన కమిటీ నియామకం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 25:** ఏఐటీయూసీ అనుబంధ సంఘం తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ జగిత్యాల జిల్లా కేంద్రంలోని మేరు సంఘం భవనంలో మంగళవారం రోజు రాష్ట్ర కార్యదర్శి మారగొని ప్రవీణ్ ఆధ్వర్యంలో 13 మండలాల ప్రతినిధులు పాల్గొని మూడవ మహా సభ నిర్వహించుకుని ఈ సందర్భంగా జిల్లా సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగొని ప్రవీణ్ మాట్లాడుతూ మార్చి 28 న పార్లమెంటు ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గం ముఖ్య సలహాదారులుగా సుతారి రాములు, మునుగూరి హనుమంతు, జిల్లా అధ్యక్షునిగా మెట్ పల్లి పట్టణానికి చెందిన ఏశమేని గణేష్,ప్రధాన కార్యదర్శి గా రామిల్ల రాంబాబు, సహాయ కార్యదర్శి మాడి శెట్టి కిరణ్ కుమార్, మల్లారపు నర్సయ్య, పొన్నం శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మామిడి రాజన్న, ఇల్లాల రవి, పొట్ట ప్రసాద్, కోశాధికారిగా పూదరి మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా కొమరోజి రాజేందర్ తదితరులను ఎన్నుకున్నారు

## మెట్టుపల్లి బార్ కౌన్సిల్ లో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా జువ్వాడి కృష్ణారావు ప్రచారం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 25:** పట్టభద్రుల ఎమ్మెల్సీ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఈరోజు మెట్ పల్లి బార్ కౌన్సిల్ లో న్యాయ వాదులను కలిసి విజ్ఞప్తి చేశారు .కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తుందని పార్టీ బలపరిచిన అభ్యర్థికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి న్యాయవాదులు కోటగిరి చైతన్య సురభి అశోక్ మధుసూదన్ రెడ్డి అబ్దుల్ హఫీజ్ మోహన్ రెడ్డి రాజోజి భూమయ్య తదితరులు ఉన్నారు

## మెట్ పల్లి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 25:** గోవింద మాంబ సమేత వీరభద్రస్వామి కళ్యాణ మహోత్సవం లో భాగంగా ఈరోజు ఉదయం హోమ యాగాలు చేశారు మరియు కళ్యాణ మహోత్సవానికి 30 మంది దంపతులు ప్రత్యేక పూజలు చేశారు రేపు రాత్రి స్వామివారి కళ్యాణం జరుగునని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ దురిశెట్టి నటరాజ్ ఇందూరి గిరిధర్ వంగల మహేష్ కోటగిరి తిరుమల చారి శ్రీ రామోజు ప్రవీణ్ గాలి పెల్లి నాగరాజు తుమ్మనపల్లి రాంప్రసాద్, స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి నాంపల్లి మారుతి, ఇల్లెందుల శ్రీధర్, వంగల మహేందర్, ఏలేశ్వరం నరసయ్య, తునికి ఆనంద్ భూమేశ్వర్ ,శేఖర్ ఆకోజి శ్రీధర్ ,కడార్ల హరికృష్ణ, కోటగిరి దశరథం దోనోజీ వెంకటేష్ తదితరులు స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు

## అరగంటలో 350 కిలోమీటర్ల జర్నీ!

**న్యూఢిల్లీ:** ఢిల్లీ నుంచి జైపూర్(రాజస్థాన్) మధ్య దూరం 300 కిలోమీటర్లు ఉంటుంది. అంతటి దూరాన్ని నిమిషాల్లో చేరుకోగలిగితే ఎలా ఉంటుంది?.. ఇలాంటి హైస్పీడ్ ప్రయాణం కోసం కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ తొలి అడుగు వేసింది. ఐఐటీ మద్రాస్ ఆలోచనతో భారత తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ సిద్ధమైంది. హైపర్‌లూప్ అనేది అత్యంత అధునాతనమైన రవాణా వ్యవస్థ. గంటకు వెయ్యి కిలోమీటర్ల ప్రయాణం ఈ రవాణా వ్యవస్థ లక్ష్యం. సుదుర గమ్యాలను నిమిషాల వ్యవధిలో చేరుకునేలా చేయడమే దీని ఉద్దేశం. అందుకే దీన్ని రవాణా వ్యవస్థలో హైపర్‌లూప్‌ను గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్నారు. వందేభారత్ తర్వాత బుల్లెట్ రైల్ మీద దృష్టిసారించిన భారతీయ రైల్వే ఇప్పుడు మరో ఘనత వైపు అడుగులేస్తోంది. భారత తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు తెలియజేశారు. ఐఐటీ మద్రాస్ సహకారంతో 422 మీటర్ల దూరం ఉన్న ట్రాక్‌ను రూపొందించారు. ఈ హైపర్‌లూప్ ప్రాజెక్టు వాస్తవరూపం దాలిస్తే అరగంటలోపే ఢిల్లీ నుంచి జైపూర్‌కు చేరుకోవచ్చన్నమాట. రోడ్డు, రైలు, నీరు, వాయు రవాణా మార్గాల తర్వాత ఫిఫ్త్ ట్రాన్స్‌పోర్టేషన్‌గా హైపర్‌లూర్‌ను చెబుతుంటారు. వాక్యూమ్ ట్యూబ్స్‌లో పాడ్స్ ద్వారా

# ప్రభుత్వ జూనియర్ కళాశాల లో వీడ్కోలు సమావేశం





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 25:** స్థానిక హుజురాబాద్ పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రోజున ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు,ద్వితీయ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ను కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు అధ్యక్షతన నిర్వహించారు .ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి,జిల్లా సీనియర్ అధ్యాపకులు మధన్ మోహన్ రావు, సత్య వర్ధన్ రావు,శశిధర్ శర్మ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు మంచిగా సన్నద్ధం అయ్యి , అందరు ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు మాట్లాడుతూ పరీక్షల సమయంలో భయభ్రాంతులకు గురి కాకుండా మంచి ఆరోగ్యవాతావరణంలో పరీక్షలు రాసి,మన కళాశాల ఉత్తీర్ణత ను జిల్లాలో మొదటి స్థానంలో నిలుపాలి అని సూచించారు.అనంతరం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మాట్లాడుతూ కళాశాల అనుభవాలు, ఉత్తీర్ణత సాధించడంలో మెళుకువలను ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తెలియజేశారు. భోజనానంతరం విద్యార్థుల చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



# గన్నీ బ్యాగులను మాయం చేసేందుకే అగ్ని ప్రమాదం డ్రామా..?

- పెబ్బేరు గోదాము ను తగలబెట్టిన దోషులను గుర్తించండి
- తెలంగాణ డీజీపి కి రాచాల ఫిర్యాదు

**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 25** ప్రమాదం జరిగి 11 నెలలు కావస్తున్నా నేరస్థులను గుర్తించకుండా పోలీసులు పబ్బం గడుపుతున్నారని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాం లో జరిగిన అగ్ని ప్రమాదంపై విచారణ వేగవంతం చేసి దోషులను గుర్తించాలని తెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ కి బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లక్డికాపూల్ లోని డీజీపి కార్యాలయంలో ఆయనను కలిసి అగ్నిప్రమాద ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 01.04.2024న వనపర్తి జిల్లా పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాం లో జరిగిన అగ్ని ప్రమాదంలో 10 కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే 12.94 లక్షల గన్నీ బ్యాగులు ధ్వంసమైన ఘటనపై పెబ్బేరు పోలీసులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఈ సంఘటన మౌలిక సదుపాయాలపై కూడా తీవ్ర ప్రభావం చూపిందని, మూడు గోదాములు సైతం నిరుపయోగంగా మారాయని, వాటి విలువ దాదాపు రూ.10 కోట్లకు పైగానే ఉంటుందన్నారు.ఎఫ్ఐఆర్ నమోదైనప్పటికీ, విచారణ ముగింపునకు రాకపోవడం, నెలల తరబడి ఛార్జ్ షీటు దాఖలు చేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ముఖ్యమైన ఆర్థిక మరియు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, బాధ్యులపై ఛార్జ్ షీట్ మరియు అవసరమైన చట్టపరమైన చర్యలను త్వరగా దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అగ్ని ప్రమాదానికి ముందు గోనె సంచులలో గణనీయమైన భాగాన్ని దుర్వినియోగం చేసి ఉండవచ్చని నివేదికలు సూచిస్తున్నాయని, మరియు రికార్డులను ధ్వంసం చేయడానికి మరియు బీమాను మోసపూరితంగా క్లెయిమ్ చేయడానికి అగ్నిప్రమాదం జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు.విద్యుత్ కనెక్షన్ లేకపోవడం వల్ల ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం లేదని,ఇది ఉద్దేశపూర్వకంగా కాల్పులు జరిపినట్లు గా పలు అనుమానాలకు తావిస్తుందన్నారు .అందుబాటులో సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ, దర్యాప్తు ఎటువంటి నిర్దిష్ట అరెస్టులకు దారితీయలేదని, చర్యలో సాధ్యమయ్యే జాప్యం గురించి ఆందోళనలు లేవనెత్తుతున్నాయన్నారు.న్యాయాన్ని నిర్ధారించడానికి మరియు సాక్ష్యాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఛార్జిషీటు ను తక్షణమే దాఖలు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు.జిల్లా సరఫరా అధికారి సంఘటన జరగడానికి కొద్ది రోజుల ముందు సెలవుపై వెళ్లారని, పౌరసరఫరాల సంస్థ వనపర్తి ఇంచార్జి జిల్లా మేనేజర్ కూడా ఆ అధికారే నని, ఈ విషయంపై మరింత లోతుగా విచారణ చేయవలసిందిగా డీజీపీని కోరినట్లు తెలిపారు.అగ్నిప్రమాదానికి ముందు మరియు తరువాత ఆర్థిక జరిగిన లావాదేవీలు, బీమా క్లెయిమ్‌లు మరియు స్టాక్ మూవ్‌మెంట్ రికార్డులతో సహా అన్ని అంశాలపై సమగ్రమైన మరియు నిష్పక్షపాత దర్యాప్తును జరిపి, గన్నీ బ్యాగ్ ల దుర్వినియోగం మరియు అగ్నిప్రమాదానికి ముందు వాటిని విక్రయించారా అనే దానిపై దర్యాప్తు చేస్తే అసలు నిజాలు బయటకు వస్తాయన్నారు. మా ఫిర్యాదులపై డిజిపి సానుకూలంగా స్పందించారని, పారదర్శకంగా నిష్పక్షపాతంగా న్యాయపరంగా పటిష్టమైన విచారణ జరిపి జాప్యం లేకుండా చార్జిషీట్ దాఖలు చేసి చర్యలు తీసుకుంటారన్న నమ్మకం తమకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వజాగౌని వెంకటన్న గౌడ్,డాక్టర్ అశోక్,ఆర్టీఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్,నాయకులు దేవర శివ,చంద్రయ్య,గౌతమ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మన్నె గూడెం ప్రభు రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 25:** నేడు మహా శివరాత్రి సందర్భంగా భీమారం మండలం మన్నె గూడెం గ్రామం లోని శ్రీ ప్రభు రాజేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 7.30 ని,లకు రుద్రాభిషేకం, అనంతరం స్వామి వారి దర్శనం తీర్థ ప్రసాదాలు మళ్ళీ రాత్రి 7.00 గంలకు భజన కార్యక్రమం, రాత్రి 11,30 నుండి 1.00 గం వరకు లింగోద్భవ సమయం న మళ్ళీ అభిషేకాలు ఉంటాయని ఆలయ ప్రధాన అర్చకులు కనపర్తి శ్రీనివాస్ చారి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కాగలరని అన్నారు.

# కోరుట్ల డివిజన్ ప్రధాన కార్యదర్శిగా తుపాకుల బాజన్న



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 25:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజాల శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మిల శంకర్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు బ్రహ్మండబేరి నరేష్ ఆదేశాల మేరకు కోరుట్ల డివిజన్ ప్రధాన కార్యదర్శిగా తుపాకుల భాజన్న నియమకమయ్యారు. ఈ మేరకు కోరుట్ల పట్టణంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో జగిత్యాల జిల్లా కార్యనిర్వాహణ అధ్యక్షులు నల్ల వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ మహిళా అధ్యక్షురాలు జిల్లా మమతా చేతుల మీదుగా తుపాకుల భాజన్నకు నియామక పత్రం అందజేశారు. ఇట్టి నియామక కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షులు బాలే అజయ్, ఉపాధ్యక్షులు వేణుగోపాల చారి, ఉపాధ్యక్షులు బాలె మహేష్, మెట్ పల్లి డివిజన్ సెక్రెటరీ జిందం ప్రతాప్, వెంకట్ రెడ్డి భార్గవ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరుమండ్ల సత్యనారాయణ, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు పోగుల రమేష్, పిఎ సిఎస్ మాజీ వైస్ ఛైర్మెన్ పాతర్ల సత్యనారాయణ, మేదరి సంఘం అధ్యక్షులు మొలునూరి మోహన్, ముదిరాజ్ సంఘం కోశాధికారి కళాల అనిల్, మహేంద్ర, పాతర్ల రవి, బొమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం పురం ఎంపిపి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి ఫిబ్రవరి 25:** మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ తెలిపారు. విద్యార్థులే ఉపాధ్యాయులు అయి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించినట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మంగీలాల్ లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు, సందీప్, కవిత,ఆదిలక్ష్మి,సారిక లు పాల్గొనగా ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు జిల్లా విద్యాశాఖ అధికారిగా శ్రీనాథ్, మండల విద్యాశాఖ అధికారిగా అనన్య, ప్రధానోపాధ్యాయినిగా కళానిధి,ఉపాధ్యాయుని నీ, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 25:** అడ్డ గూడూరు మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ఉపాధ్యాయులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాజ వర్ధన్ రెడ్డి. ఏఏపీసి చైర్మన్ సిహెచ్ సరిత, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ సమాజానికి మార్గదర్శకులు: మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి




**షణ్ముఖ వెలుగు,సిటీ ప్రతినిధి ఫిబ్రవరి 25:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మేడిపల్లి శాఖ నూతన కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకోబడిన సురకత్తుల చిరంజీవి రావు, సెక్రెటరీ సల్ల సురేందర్, కోశాధికారి జెట్టి శివకుమార్ మరియు కమిటీ సభ్యులను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సమాజ నిర్మాణంలో నగర అభివృద్ధికి సలహాలు, సూచనలు అందించడంతో పాటు ప్రజలందరిని భాగస్వాములు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సలహాదారులు కొలను సావిత్రి, ఆకుల మోహన్ రావు, దేవులపల్లి వేణుగోపాల్ రావు, ఉపాధ్యక్షులు చెదురు లలిత, కాకి వెంకట్ రెడ్డి, దాసరి రాజు, జాయింట్ సెక్రెటరీ మెరుగు కృష్ణ యాదవ్, ఆర్గనైజర్ సెక్రెటరీ కొర్రముల శ్రీరాములు గౌడ్,ఎగ్జిక్యూటివ్ సభ్యులు మల్లాది వెంకట్ రెడ్డి,కదరు రవీందర్,జాగర్లమూడి కోటేశ్వరరావు,గుగులోతు శాంత తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రాధాన్యత కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఇవ్వాలి



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 25:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కృష్ణారావు లు కోరుట్ల కోర్టు లోని బార్ అసోసియేషన్ న్యాయవాదులను కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతు తెలుపుతూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్ రావు, కోశాధికారి చిలువేరి రాజశేఖర్, గోనె రాజేష్ కన్నా, మచ్చ రమణ మూర్తి, కడకుంట్ల సదాశివ్ రాజు, తోకల రమేష్, కస్తూరి రమేష్, కొంపల్లి సురేష్, తోట ఆంజనేయులు, సయ్యద్ అనసోద్దీన్, ఫసియొద్దిన్ , ఓర్సు రాములు, సంగ విజయ్ సాయి, శ్రీధర్, రోజా,ఉమ, దీప, అంబల్ల నాగనిర్మల ,అల్లె రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పేట మండలం లో శివరాత్రి కి ముస్తాబు అయిన శివాలయాలు



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 25:** శివరాత్రి పర్వదినం సందర్భంగా ఎల్లారెడ్డి పేట మండలంలోని అన్ని గ్రామాల్లోని శివాలయాలు ముస్తాబు అయ్యాయి. ఆలయాలలో ఆది దంపతులు అయిన శివ పార్వతుల కళ్యాణ వేడుకలకు ఆలయ కమిటీలు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయాలను అందంగా విద్యుత్తు కాంతులు ఏర్పాటు చేశారు. ఉదయం నుండి ఆలయాల్లో అభిషేకాలు ,అర్చనలు,పూజలు నిర్వహించే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు .

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 25:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రజల పక్షాన నిరంతరం కొట్లాడి, జైలుకు వెళ్ళింది బిజెపి కార్యకర్తలమే అని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క బీజేపీకే ఉందని, బీసీల కోసం నిజంగా పోరాడేది బిజెపి మాత్రమే అని అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ ని సీఎం చేస్తామని ప్రకటించింది బిజెపి నేనని ఈరోజు బీసీలు బీసీలు అని హంగామా చేస్తున్న పార్టీలు కేవలం ఓట్ల కోసం చేస్తున్న కొంగ జపమే లేకపోతే కుల గణనలో ముస్లిం లను బీసీల్లో చేర్చి నప్పుడు కాంగ్రెస్ మీద ఆ పార్టీలు, ఆ పార్టీల ఎమ్మెల్సీ అభ్యర్థులు నోరు మెదపలేదు ఎందుకు అని అది ఆ వర్గం ఓట్ల కోసం చేస్తున్న బుజ్జగింపు రాజకీయం కాదా అందుకే వారికి ఓట్లు వేస్తే కాంగ్రెస్ కు వేసినట్టే ఒకవేళ వాళ్ళు గెలిచినా వారు చేరేది కాంగ్రెస్ పార్టీలో నే బీసీల అభివృద్ధిని అనుక్షణం కాంక్షించే బిజెపి అభ్యర్థులనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని మేధావులంతా ఒక్కసారి ఆలోచించి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, ఇతరులకు గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మాసం ప్రసాద్ ,చెట్లపెల్లి సాగర్ ,ఓం ప్రకాష్ ,గుండేటి వంశీ ,కట్ట శ్రీనివాస్ ఇట్యాల శంకర్ ,కొక్కుల మురళి, కోడూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు భీమేశ్వర స్వామి ఆలయం లో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 25:** మహాశివరాత్రి సందర్భంగా భీమారం మండల కేంద్రంలోని స్వయంభు వెలసిన శ్రీ భీమేశ్వర స్వామి శివాలయం లో ప్రతి ఏటా మూడు రోజులు పాటు జరిగే శివరాత్రి వేడుకలు బుధవారం ప్రారంభమవుతాయని గౌరీ గణనాథ పూజ, స్వస్తి, పుణ్య వచనం హెూమం సామూహిక నవగ్రహ శుక్రవారం ఉదయం స్వామి వారి కళ్యాణం మరియు అన్నదాన కార్యక్రమం ప్రత్యేక పూజ లింగోద్భవ సమయంన మళ్ళీ అభిషేకాలు పూజలు ఉంటాయని ఆలయ అర్చకులు నంబి గోపాలకృష్ణ అశోక్, శర్మ ,వినయ్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తుంటారు . ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మేడి పల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో ముందస్తు సైన్స్ డే వేడుకలు




**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 25:** ఉమ్మడి మేడిపల్లి మండలం లోని తెలంగాణ మోడల్ (ఆదర్శ )పాఠశాలలో ప్రిన్సిపాల్ నాగ సుధారాణి ఆధ్వర్యంలో ముందస్తు సైన్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ ను ఆవిష్కరించిన సందర్భంగా సైన్స్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను, మోడల్ లను విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రదర్శించారు. విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ జవాబులను ఇచ్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ డి.నాగ సుధారాణి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి మోడల్ లను మరి ఎన్నో తయారు చేయాలని కొత్త విషయాలను ఆవిష్కరించాలని భావి భారత సైంటిస్టులు గా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వి.సందీప్ కుమార్, బి.రవీందర్, డి.కవిత, వై.సరిత డి.కృష్ణ లతో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తండ్రి ఆస్తి కోసం కొన్న కొడుకే చోరీ నాటకం..

# సూత్రధారి కోడలు పాత్రధారి కొడుకుతో సహా మరో ఐదుగురి అరెస్ట్







- తండ్రి ఆస్తికోసం పథకం ప్రకారం దొంగతనం
- 70 తులాల బంగారం, 1.5 లక్షల నగదు స్వాధీనం
- 24 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు
- ఐదుగురిపై కేసు నమోదు
- పోలీసులకు పలువురు అభినందనలు

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 25** హుజురాబాద్ లోని ప్రతాప వాడకు చెందిన ప్రతాప రాఘవరెడ్డి ఇంట్లో ఆదివారం అర్ధ రాత్రి దొంగలు ఇంట్లోకి చొరబడి 70 తులాల బంగారం తో పాటు ఏడు లక్షలు నగదు దోచుకెళ్లిన విషయం విధితమే.

**ఈ భారీ దొంగతనం పోలీసుల విచారణలో నివ్వెరపోయే నిజాలు బయటపడ్డాయి.**

ఈ సందర్భంగా హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ కన్న కొడుకే తండ్రి ఆస్తి కోసం పథకం ప్రకారం దొంగతనం చేయించాడని పోలీసుల విచారణలో తేలిందని అన్నారు. వివరాల్లోకి వెళితే రాఘువరెడ్డి కి ఇద్దరు కుమారులు ఉన్నారని వారిలో పెద్ద కుమారుడు నాగరాజు, అతని భార్య శాలిని కలిసి తండ్రి వద్ద ఉన్న బంగారు నగలు, నగదు కాజేసేందుకే కుట్ర పన్ని తాను నిర్వహించే హెూటల్లో పనిచేసే అమీర్ సాయం కోరగా అమీర్ కూడా అంగీకరించడంతో ఒక పథకాన్ని అమలు చేయాలనుకున్నారు. అమీర్ కు బంధువైన వరంగల్ జిల్లా మల్కాపూర్ కు చెందిన సమీర్ ను ఈ దొంగతనం చేయాలని కోరడంతో సమీర్ కూడా సరే అని చెప్పి సమీర్ స్నేహితులైన మున్నా, కృష్ణ లను కలుపుకొని ఒప్పందం కు తీసుకున్నాడు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో నాగరాజు నిర్వహించే హెూటల్ లో సమీర్, మున్నా, కృష్ణ కలుసుకున్నారు. హెూటల్లోనే దొంగతనం గురించి చర్చించుకుని సుపారి మాట్లాడుకున్నారు. అదే సమయంలో మద్యం తాగేందుకు నాగరాజు అమీర్ కు డబ్బులు మద్యం తీసుకురమ్మని చెప్పగా అమీర్ వెళ్లి తీసుకువచ్చాడు. మద్యం తాగిన అనంతరం పథకం ప్రకారమే ఆదివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో నాగరాజు ఉండే ఇంటిపై కి నలుగురు చేరుకున్నారు. తనపై ఎలాంటి అనుమానం రాకూడదని నాగరాజు కూడా తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంట్లో పడుకున్నాడు. అంతా నిద్రిస్తున్న సమయంలో మరికొంత మద్యం కావాలని చెప్పడంతో అమీర్ మద్యం తీసుకువచ్చేందుకు బయటకు వెళ్తున్న సమయంలో ముందుగానే అనుకున్న విధంగా రాఘవ రెడ్డి ఇంటి ముందు ఉన్న మోటార్ ఆన్ చేసి వెళ్ళాడు. మోటర్ ఆఫ్ చేయడానికి రాఘవరెడ్డి ఇంట్లో నుంచి ఎవరైనా బయటకు వస్తే దాడికి పాల్పడవచ్చని పన్నాగం పన్నారు. వారు ఊహించినట్లే రాఘవరెడ్డి ఇంట్లో నుంచి వారి సతీమణి మోటర్ ఆఫ్ చేయడానికి తలుపు తీసి బయటకు వచ్చింది. అక్కడే మాటు వేసి ఉన్న ముగ్గురు దుండగులు వెంటనే ఆమెపై దాడి చేసి ఇంట్లోకి చొరబడ్డారు. రాఘవ రెడ్డి తో పాటు భార్య వినోద వారి కూతురు మానస లపై దాడి చేశారు. రాఘువరెడ్డి, వినోద లపై కత్తులతో దాడి చేసి వారి వద్ద ఉన్న 70 తులాల బంగారం తో పాటు లక్ష 50 వేల రూపాయల నగదు పట్టుకొని పారిపోయారు. విషయం తెలుసుకున్న హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ రంగంలోకి దిగి పలు కోణాల్లో విచారణ జరిపారు. కరీంనగర్ నుంచి డాగ్ స్వాడ్ తో పాటు క్లూస్ టీం తో వివరాలు సేకరించారు. అనంతరం మూడు బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టారు. ఏ చిన్న ఆధారాన్ని కూడా వదిలిపెట్టకుండా క్షుణ్ణంగా పరిశీలించి చివరికి రాఘవరెడ్డి తనయుడు నాగరాజు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని నిర్ధారణకు వచ్చి అతని అదుపులో తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. దొంగతనం ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ హుజురాబాద్ పోలీసులు 24 గంటల్లోనే నిందితులను పెట్టుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇంత త్వరగా సమస్యను పరిష్కరించినందుకు కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి, హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి తో పాటు టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్సై మహమ్మద్ యూనస్ అలీ, సిసిఎస్ టీం సిబ్బంది సురేందర్ పాల్, సాయి అవినాష్, టెక్ టీం సిబ్బంది ప్రదీప్, సంతోష్ తోపాటు సిబ్బందిని అభినందించారు

# బీజేపీదే గెలుపు హవా..

**-టీచర్ ఎన్నికల్లో గెలుపు నల్లేరు నడకే... పట్టభద్రుల నియోజకవర్గంలో గెలుపు బాటలో అంజిరెడ్డి**

**మరికొద్ది గంటల్లో కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్-మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ రెండు స్థానాల్లో గెలుపు ఎవరిని వరిస్తుందనే దానిపై చర్చోపచర్చలు మొదలయ్యాయి. గెలుపు మాదంటే మాదేనంటూ రాజకీయ పార్టీలు, పోటీ చేస్తున్న అభ్యర్థుల అంచనాలు వేసుకుంటున్నారు. ఇంతకీ గెలుపు అవకాశాలు దక్కేదెవరికి?..**

- రెండో ప్రాధాన్యత ఓటుతో విజయం తథ్యమని తేల్చిన సర్వేలు
- సర్వేల్లో ఆమడ దూరంలో కాంగ్రెస్ అభ్యర్థి
- అధికార కాంగ్రెస్ కు ఇక మూడినట్లే...
- బిఆర్ఎస్ కు ప్రధాన ప్రతిపక్షంగా నిలదొక్కుకోవడమే కష్టమే





**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 25:** వివిధ సంస్థలు నిర్వహించిన సర్వే నివేదికలు, ఇంటెలిజెన్స్ వర్గాలకు అందుతున్న సమాచారం మేరకు బీజేపీ బలపర్చిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కు కొమరయ్య గెలుపు ఖాయమైనట్లే ఆయన గెలుపు నల్లేరుపై నడకేనని తేల్చేశాయి. దీంతో రాజకీయ పార్టీల, ప్రజల, పట్టభద్రుల, టీచర్ల, మీడియా దృష్టి అంతా ఇప్పుడు పట్టభద్రుల నియోజకవర్గంలో ఎవరు గెలవబోతున్నారనే దానిపైనే ఊహాగానాలు, విశ్లేషణలు చేస్తున్నాయి. తనకు అందుతున్న సమాచారం ఆధారంగా ఫలానా పార్టీ గెలవబోతుందని కానీ ఈ స్థానంలో గెలుపు ఎవరిదనే అంశంపై రాష్ట్ర ఇంటెలిజెన్స్ వర్గాలు ముఖ్యమంత్రికి, కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు కేంద్ర మంత్రులకు సమాచారం అందించాయి.

ఈ సమాచారం ప్రకారం... గెలుపు బాటలో బీజేపీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి అందరి కంటే ముందున్నారని తేలింది. బీజేపీ అభ్యర్థికి 37 నుండి 40 శాతం ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరిక్రిష్ణ కు 32 నుండి 31 శాతం ఓట్లు వచ్చే అవకాశాలున్నట్లు తెలిసింది.

ఆశ్చర్యపోయే విషయమేమిటంటే అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి 23 నుండి 26 శాతం ఓట్లకే పరిమితమయ్యే అవకాశముందని తేల్చేశాయి. దీంతో ఖంగుతిన్న కాంగ్రెస్ అభ్యర్థి ఓటుకు రూ.5 వేల నుండి 7 వేల వరకు పంపిణీ చేసి ఎట్లాగైనా గెలవాలనే కసితో రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.అట్లాగే వివిధ సర్వే సంస్థల నివేదికల్లో నూ బీజేపీ, బిఎస్పీ అభ్యర్థికి మధ్య 4 నుండి 7 శాతం ఓట్ల తేడా ఉందని, బీజేపి కే గెలుపు అవకాశాలున్నాయని అంచనా వేశాయి,

ఈ సర్వేల్లో నూ కాంగ్రెస్ అభ్యర్థి మూడో స్థానానికే పరిమితం కావడం గమనార్హం. విశేషమేమిటంటే మొదటి ప్రాధాన్యత ఓట్లతో ఏ పార్టీ అభ్యర్థి కూడా గెలిచే అవకాశాలు లేవని ఆయా సర్వే సంస్థలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో రెండో ప్రాధాన్యత ఓటు కీలకంగా మారింది.

అయితే ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరిక్రిష్ణ కు తొలి ఓటేసిన వారిలో.,అత్యధికంగా బీజేపీ అభ్యర్థికే రెండో ప్రాధాన్యత ఓటేయాలని భావిస్తున్నట్లు సర్వే సంస్థలు తేల్చడం తో బీజేపీ గెలుపు ఖాయమని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. బీజేపీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి చివరి రెండ్రోజులు అప్రమత్తంగా ఉంటూ ఆర్థిక వనరులను ఖర్చు చేయగలిగితే గెలుపు సునాయాసమవుతుందని ప్రత్యర్థి పార్టీల నేతలే మాట్లాడుకోవడం గమనార్హం.

మరోవైపు ఈ రెండు స్థానాల్లో బీజేపీ గెలిస్తే కాంగ్రెస్ కు మూడినట్లేనవి రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ తన సిట్టింగ్ స్థానాన్ని కోల్పోతే సొంత పార్టీలో నే లుకలుకలు మొదలవుతాయని, సీఎంపై అసమ్మతి ఎక్కువై సీటు కే ఎసరు వచ్చే ప్రమాదమూ లేకపోలేదని కాంగ్రెస్ నేతలే గుసగుసలాడుకుంటున్నారు అదే సమయంలో బిఆర్ఎస్ ఉనికి మరింత కష్టమవుతుందన్న ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని బీజేపీ భర్తీ చేస్తూ పోరాటాలతో కాంగ్రెస్ ను మరింత ఇరకాటంలో కి నెట్టే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలువక లేకపోతే కాంగ్రెసు పార్టీ లో చీలిక లేదా ఊహించని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని విశ్లేషకులు భావిస్తున్నారు

# బాలుడి కిడ్నాప్ కేసుని ఛేదించిన సనత్ నగర్ పోలీసులు




**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 25:** బాలానగర్ డిసిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో డీసీపీ సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఫతే నగర్ శివాలయం రోడ్డులో కలివల గీత, రాధే భార్య భర్తలు స్క్రాప్ సేకరించి అమ్ముకొని తమ ఇద్దరు పిల్లలతో జీవించేవారు ఈ నెల 22 వ తేదీన రాత్రి తల్లి గీత దగ్గర నిద్రిస్తున్న 8 నెలల బాలుడు శివం ను ఇద్దరు దుండగులు పథకం ప్రకారం కిడ్నాప్ చేశారు.. వారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సనత్ నగర్ పోలీసులు మరియు ఎస్ ఓ టీ బాలా నగర్, సి సి ఎస్ బాలా నగర్ ,పోలీసులు డిసిపి పర్యవేక్షణ లో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. సీ సీ కెమెరాల ఆధారంగా నిందితులు బాలుడి కిడ్నాప్ కు ముందే పాల డబ్బా కొన్నట్లుగా గుర్తించి ఆ కోణంలో దర్యాప్తు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు బీహార్ కు చెందిన సత్యనారాయణ, శోభా దేవి దంపతులకు పిల్లలు లేకపోవడంతో సత్యనారాయణ తన సహచరుడు సన్నీ కుమార్ పాండే తో కలసి ప్లాన్ ప్రకారం పేద కుటుంబానికి చెందిన బాలుడిని కిడ్నాప్ చేస్తే ఎలాంటి సమస్యలు ఉండవని భావించి బాలుడిని ఎత్తుకెళ్లి నట్లుగా తెలిపారు. పోలీసులు కిడ్నాప్ అయినా పిల్లాడి గురించి వెతుకుతున్నారని తెలుసుకున్న నిందితులు వారి స్వ రాష్ట్రానికి పారి పోతుండగా పట్టుకున్నారాని తెలిపారు. పోలీసుల విచారణలో .. కిడ్నాపర్లు నుండి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించి నిందితులు సత్యనారాయణ , సన్నీ కుమార్ పాండే ని, రిమాండుకు తరలిస్తున్నట్లు వెల్లడించారు.. కేసును ఛేదించిన సనత్ నగర్ పోలీసులను ఎస్ఓటి బాలానగర్ పోలీసులను మరియు సిసిఎస్ బాలానగర్ పోలీసులకు రివార్డులు ఇచ్చి డిసిపి సురేష్ కుమార్, మరియు ఏసిపి హనుమంతరావు అభినందించారు.

